తూర్పుబెంగాలీ వివిధ ప్రతినిధులు పలువురు శ్రీ హుస్సేన్ అలీ ఉన్నంత ఆనుకూల పరిస్థితిలో లేరు. ప్రవాసంలో తూర్పుబెంగాలీ నేతలు అత్యధికంగా ఉన్న పాకిస్తానీ దౌత్య కార్యాలయం తప్పకుండా ఒక్కసారి కలకత్తాలోనికి ఇతరులకు, తమకు చేతనైతే తాము ఉన్న దేశాన్ని లక్షణ కోరడమో, లేక తమ స్వంత చుట్టాలు, స్నేహితులకు విరుద్ధంగా పరదేశంలో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వం సాగిస్తున్న అత్యాచారాలకు మూగగా బాధ పడటమో తప్ప మరో మార్గం లేదు.

న్యాయ విషయాలను దృష్టిలో పెట్టుకుని చూసినట్లయితే, బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని భారత్ గుర్తించమన్నట్టికి భారత గడ్డపై బంగ్లాదేశ్ మిషన్ పని చేయడం అన్యాయమైన వ్యవహారంగా కనబడుతుంది. కాని ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో ఇటువంటి పరిస్థితులు కొత్తవేమీ కావు. రష్యాలో ప్రిన్స్ మినొక్ పట్ల విధేయతను ప్రకటించిన కంబోడియా మిషన్ ఉన్నది. భారత్ మాత్రం బంగ్లాదేశ్ మిషన్ నిరంతరాయంగా పని చేస్తూ ఉండగా, శ్రీ హుస్సేన్ ఆకి స్థానంలో వచ్చిన పాకిస్తానికి సౌకర్యాలు కలిగించడానికి వాగ్దానం చేసి, వ్యాయం పట్ల కొంత మక్కువ దృష్టితో వ్యవహరించాల్సి వచ్చింది.

—స్టేట్స్‌మన్ సౌజన్యంతో.

బాటా ఫ్యాక్టరీ మూసివేత

12 వేల మంది పనివారి తొలగింపు

కలకత్తా, ఏప్రిల్ 26: బాటానగర్‌లోని తమ ఫ్యాక్టరీని, కార్యాలయాలను బాటా షూ కంపెనీ నిన్నటినుంచి మూసివేసింది. కంపెనీ చేతులలో లేని పరిస్థితుల కారణంగా వీటిని నిలిపివేసినట్లు నిన్న ప్రకటించారు.

బాటానగర్‌లోని ఫ్యాక్టరీ పట్ల ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీ జె. పట్టు నిన్న ఒక నోటీసు పెట్టారు. పనివారు బస్తీని పూర్తవంగా వదిలి పనులపట్ల మూసివేయవలసి వచ్చినందుకు పరిహారం ఇచ్చే లేదని యీ నోటీసులో పేర్కొన్నారు. అత్యవసర ఎసెల కోసం కోరిన వారిని మినహాయించి తక్కిన పనివారి నందరినీ నిన్నటినుంచి తొలగించినట్లు తెలిపారు.

ఈ మూసివేత ఫలితంగా సుమారు 12 వేల మంది నిరుద్యోగులు కాగలరని కంపెనీ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

కార్మిక సంఘం నిరసన

ఫ్యాక్టరీని, కార్యాలయాలను అకస్మాత్తుగా మూసివేయడం పట్ల బాటా వర్కర్స్ యూనియన్ నిన్న నిరసన తెలియజేసింది.

ఈ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. పాల్ ఒక ప్రకటన చేస్తూ యూనియన్ సంప్రదింపులు జరపకుండా ఫ్యాక్టరీని కంపెనీ మూసివేసిందన్నారు.

ఉభయపక్షాల మధ్య చర్చలు జరుగుతున్న సమయంలో వాటి ఫలితాలను చూడకుండా కంపెనీ ఉద్యోగులను బాధించే ఉద్దేశంతో మూసివేతను ప్రకటించిందన్నారు.

పాక్ ఆంతరంగిక విషయాల్లో భారత్ జోక్యం చేసుకోలేదు

సరిహద్దు ప్రాంతాలు సందర్శించిన పిమ్మట న్యూజిలాండ్ లేబర్ పార్టీ నాయకుని ప్రకటన

కలకత్తా, ఏప్రిల్ 26: సరిహద్దులలో కార్యాలు చేయబడిన బంగ్లాదేశ్ శరణార్థుల శిబిరాలను చూసివచ్చిన న్యూజిలాండ్ లేబర్ పార్టీ నిర్వహణలు సభ్యుడు శ్రీ ట్రెవర్ జెయింగ్ నేడు ప్రెస్‌క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారాలలో భారత్ జోక్యం చేసుకోవలసిన తమకు ఉద్యమం కలిగినట్లు ప్రకటించారు.

సైనిక అధికారులు అధికారాలకు భంగపడిన పాకిస్తాన్ పౌరులు ఎదిలిపెట్టి పారిపోయినప్పుడు బంగ్లాదేశ్ ప్రజలకు జాలిపడేం కేవలం ఆశ్రయాన్ని న్యాయమే కలుగజేస్తున్నదని అయన అన్నారు.

బంగ్లాదేశ్‌లోని పరిస్థితులు ఎప్పటికీ వ్యతిరేకంగా వెళ్లి అవి అంతరంగిక విషయం అంటే అవుతుంది. అయితే ఆ ప్రాంతంలో 7 కోట్ల ప్రజలు యుద్ధపు తీర్పుకు గురవుతున్నారు అని వారు అన్నారు.

శాంతియుతంగా సమయంలో ఎక్కడ అయుధాలు సరఫరాచేసే దేశం కేవలం సమస్యను అత్యాధికపరచి జరుపుతున్నదని చెప్పుకోవలసిన శ్రీ యింగ్ స్పష్టంచేశారు, పాకిస్తాన్ అయుధాలు సరఫరా చేయడం నిలిపివేయాలని అన్ని దేశాలకు విజ్ఞప్తి చేశారు.

బంగ్లాదేశ్ వ్యవహారం ప్రపంచం అంతా ఆందోళన చెందవలసిన వ్యవహారం. దీనికి సమితి జోక్యం చేసుకోవడం అంత్యంత అవసరం అని అయన అన్నారు.

తాత్కాలిక సిబ్బంది తొలగింపు

కృష్ణాజిల్లా కలెక్టరు చర్య

విజయవాడ, ఏప్రిల్ 26 : ఈ రోజు జిల్లా కలెక్టరు సమ్మె పరిస్థితి గురించి పనిచేస్తున్న పనివారలను గురించి సమీక్షించడం విద్యా అధికారుల సమావేశం ఏర్పాటు చేశారు.

గడిచిన రెండు జిల్లా పనివారు తాత్కాలిక ఉద్యోగులు ఈ రోజు ఉదయం నుంచి లేదు నిన్నటి సాయంకాలం వరకు భారీయుద్ధ పనులలో పాల్గొన్నవారిని నిలుపుదల చేయడం జరిగింది, తెలుస్తున్నది.

విజయవాడ, గుడివాడ, బందరు మున్సిపాలిటీలలో పనులు చేస్తున్న కూలీలు పనులలో పాల్గొనకుండా చేసి పర్యవసానం చూపుతున్నారు.

విజయవాడ శ్రీనివాసమహల్ ముందు రోడ్డుపై నుండి పోయిన మరికి సీటిని తోడి [illegible] ఈ రోజు పైపులు [illegible] పనులు [illegible] శ్రీ సి. వి. [illegible] తెలియ చేశారు. (రా. ఆ)

వి. బి. రాజు భేటీ

హైదరాబాదు, ఏప్రిల్ 26: శ్రీ వి. బి. రాజు బిహార్ కొత్త అంబాసిడర్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య మరి ఇతర కలిసి కొన్నారు.

రాష్ట్రానికి యితోధిక అధికారాలకై శాంతియుత మార్గాల్లో యత్నం

ఆందోళన పద్ధతులను డి. ఎం. కె. అవలంభించదని శ్రీ కరుణానిధి ప్రకటన

కోయంబత్తూరు, ఏప్రిల్ 26 : రాష్ట్రానికి ఎక్కువ అధికారాల సాధనకై డి.ఎం.కె. పార్టీ నిన్నటి ఆందోళన పద్ధతిని చేపట్టదని, లక్షిద్వీప కార్యక్రమాల అమలుకై యితోధిక అధికారాలకోసం సంతాంతియుతంగాను రాజ్యాంగ బద్ధంగాను ప్రయత్నాలు చేయగలదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నిన్న ప్రకటించారు.

డి. ఎం. కె. సాధారణ మండలి రెండు రోజుల సమావేశం ముగింపు సందర్భంగా జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, ఎన్నికల వాగ్దానాలను తమ ప్రభుత్వం చేతనైనంత వరకు అమలు జరుపుతుందని హామీ యిచ్చారు.

రాష్ట్ర విద్యామంత్రి, పార్టీ ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ నెడుంజెళియన్ ప్రసంగిస్తూ, తమిళనాడులో ఏ మూలలో నైనా హింసకు ప్రచేశపెట్టాలని చేసే ప్రయత్నాన్ని మా పార్టీ గట్టిగ

నాటుపొగాకు పిడుదలకు కృషి

ఏలూరు సభలో మంత్రి శ్రీ కాకాని వివరణ

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, ఏప్రిల్ 26 : ప్రస్తుతము నాటు పొగాకు ధర మితరీతంగా పడిపోవడంతో దాని పండించే రైతులు వెనుకొంటున్న స్థితి సమస్యలను గురించి వై. ఎం. హెచ్. పి. హాలులో ఏర్పాటు చెయ్యబడిన సభలో ప్రసంగిస్తూ, రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ప్రభుత్వం కూడా ఈ విషయంలో చాలా ఆందోళన చెందుతోందని వాణిజ్య పంటలు ముఖ్యంగా నాటు పొగాకు పంటలో అధ్రస్థానం వహించిన ఆంధ్ర రైతుల క్షేమాలను గురించి ఆలోచిస్తోందని అన్నారు.

ఈ విషయంలో శాశ్వత పరిష్కార మార్గం కొనుగొనవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందు నిమిత్తం ఈ పొగాకు ఎగుమతి వాణిజ్యం, క్రీకామళం, తూర్పు ఏజెన్సీ దారి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, ఒంగోలు, కిమ్మం, పరంగల్లు జిల్లాల తాలూకు ప్రతినిధులతో ఏర్పడిన ఒక కమిటీని నియమించి తద్వారా ప్రభుత్వ వాణిజ్య సంస్థతోను, దేశంలోని ప్రముఖ పొగాకు వ్యాపార సంస్థల రెంటితోను నేరుగా సంప్రదింపులు జరిపి ఈ కమిటీ రెండు నెలలలో తమ పరిశీలనగట్టు తాము ప్రభుత్వానికి విధుల అమ్మేటట్లు ప్రభుత్వం పని ఉంటుందన్నారు.

పొగాకు రైతులువారు తిమకొప్పుబాకీలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారు కనుకనాటు వ్యాపార సహకార భూమి తనఖా బ్యాంకు అధ్యక్షులు, ప్రభుత్వమునకు ఇప్పటివరకు అప్పుల తాలూకాలు చెల్లించుటకు వరకు పాడిగించ వలసినదని కోరుతూ తీర్మానమును సభ్యులందరు ఏకగ్రీవంగా ఆమోదించారు. పైన మాట్లాడిన కమిటీకి పార్లమెంటు సభ్యులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ అధ్యక్షులుగాను, ఏలూరు భూమి తనఖా బ్యాంకు అధ్యక్షులు శ్రీ మాగంటి సీతారామయ్య, శ్రీ పాలూరు వెంకటరావు కార్యదర్శులుగాను ఉంటారని, వీరు శాఖ మిగిలిన జిల్లాలకు ప్రతినిధులను పిలిచి, తమకు తదుపరి ప్రకటిస్తామని మంత్రి అన్నారు.

సభను ప్రారంభిస్తూ, శ్రీ కొమ్మారెడ్డి ప్రభుత్వము ధాన్యమునకువలె నాటు పొగాకుకి కూడా ధర నిర్ణయించి తామే కొనవలసినదని, లేక పొగాకును తామే గిడ్డంగులలో నిలువ చెయ్యకూడ బుజుమెచ్చు వస్తుతి గావి చేయవలసి ఉంటుందన్నారు.

శ్రీ మాగంటి సీతారామయ్య సభమర్యాదలు చేయగా పొగాకు పరిశ్రమలో సహకార ఉద్యమ విమర్శదారుల సంఘము ఏర్పాటు పెట్టుటకు అవసరమైన చర్యలు తీసుకొనుచుండుటని మూడు నెలలు.

శ్రీ మూళ్ళ వెంకట నారాయణ పొగాకు కూడా పంటల తీరూ పథకం వర్తింప చేస్తే బాగుంటుందన్నారు.

శ్రీ సిద్ధమనేని కోటేశ్వరరావు నాటుపొగాకు నాకు కనీస ధర నిర్ణయించు గిడ్డంగులను నిలువ యుంచే ఏర్పాటులు ప్రభుత్వం చెయ్యాలన్నారు.

ఇంకా శ్రీయుతులు పాలడుగు వెంకటరావు కలపాక సూర్యప్రకాశరావు వెంకటరాజుగారు, గోపాలకృష్ణయ్య కూడా పొగాకు రైతుల సమస్యలను గూర్చి ప్రసంగించారు.

సభకు కృష్ణా గుంటూరు పశ్చిమ గోదావరి, జిల్లాల నుండి సుమారు 500 మంది రైతులు హాజరయ్యారు. (స్వ. వి)

ఉదయగిరి తాలూకాలో అనావృష్టి

సహాయంకోసం శాసనసభ్యుడు శ్రీ ధనెంకుల నరసింహం విజ్ఞప్తి

నెల్లూరు, ఏప్రిల్ 26 - ఉదయగిరి తాలూకాలో గడచిన సంవత్సరం అనావృష్టి వల్ల పైర్లు పూర్తి అవసరం లభించలేదని, 50 వేల ఎకరాలలో వేసిన పైర్లు ఎండిపోయాయని ఆ ప్రాంత సభ్యుడు శ్రీ ధనెంకుల నరసింహం ముఖ్యమంత్రికి సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

అనావృష్టివల్ల ఉదయగిరి తాలూకాప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆ వినతి పత్రంలో వివరించారు. త్రాగునీటి పరిచుల సహకార చేబట్టవలసి పోవటమే వాటిని పూర్తి గావించడానికి ప్రభుత్వం శ్రద్ధ వహించడం లేదన్నారు.

పంటలు లోపించి గ్రామాలలో కమ్ము పూర్తిగా ఉన్న నీటి పరిచుల పనులు, రహదారులను ప్రారంభించాలని కోరారు. సంగి నీటి కొరత తీర్చడానికి పరిగా గ్రామాలు మంజూరు చేయాలన్నారు. కలెక్టర్ సహకం ద్వారా ప్రతి గ్రామానికి విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు కైకొనాలని శ్రీ నరసింహం కోరారు.

తూర్పు గోదావరిలో గ్రంథాలయాల పరిస్థితి

లోకల్ లైబ్రరీ స్థితులు సమీక్ష

కాకినాడ, ఏప్రిల్ 26 - శ్రీ కె. వి. కొండలరావు అధ్యక్షతన తూర్పు గోదావరి జిల్లా పబ్లిక్ లైబ్రరీ అధారిటీ సమావేశం జరిగింది. మాజీ అధ్యక్షుడు శ్రీ తోట సర్వరాయుడు సమావేశం ప్రారంభిస్తూ తీర్మానించారు.

విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం ప్రతిపాదించిన అభ్యర్థుల కేంద్రానికి ఉచిత పుస్తక సమకూర్చడానికి సంఘాలవారు అంగీకరించారు. పుస్తకాలకోసం డిపాజిట్ కట్టిన వారి డిపాజిట్ మొత్తాలు వారుకోరితే తిరిగి ఇవ్వడం జరుగుతుందన్న విశ్వాసాన్ని నెలకొల్పాలని అధ్యక్షుల వారు పేర్కొన్నారు.

20 గ్రంథాలయ శాఖలు ప్రారంభించవలసి ఉండగా అన్ని 20 వేల రూపాయల వ్యయం కాగలదని అందువల్ల పుస్తక డిపాజిట్ కేంద్రాల ప్రారంభించవలసిదిగా ఆదుకునవలసి యున్నారు.

కె. ఆర్. వి. కె. గ్రంథాలయానికి తదితర ప్రయివేటు గ్రంథాలయాలకు ఆర్థిక సహాయం ఇవ్వడానికి శక్తివంచన లేకుండా పని చేస్తామని ఆయన అన్నారు.

వల్లాపురంలో హరిజనులకు పునరావాసం

ఖమ్మం, ఏప్రిల్ 26: మధిర సమితివల్లాపురం గ్రామంలో హరిజనుల పునరావాస కాలనీకి ఇరిగేషను మంత్రి శ్రీ కోటం సిద్ధారెడ్డి శంకుస్థాపన చేశారు. 1969 మేలో సంభవించిన తుఫానువల్ల ఆ గ్రామం దెబ్బ తిన్నది.

155 హరిజన కుటుంబాలకు 38 హరిజనేతర కుటుంబాలకు పునరావాసం కల్పించడానికి రు. 40 వేల ఖర్చుతో 14 ఎకరాల 11 గుంటల భూమిని సాంఘిక సంక్షేమశాఖవారు సేకరించారు.

కొత్తవాలనీలో మంచినీటి బావులకోసం ఎనిమిదివేల రూపాయలు మంజూరు చేశారు.

గ్రామీణ ప్రాంతాలలో పక్కా గృహాలు కట్టడానికి గ్రామీణప్రాంత గృహనిర్మాణ సంస్థను వెంకట్రోలేదోవద ప్రభుత్వం చేస్తున్నదని మంత్రి శ్రీ సిద్ధారెడ్డి అన్నారు.

పాలయిన కలెక్టర్ శ్రీ కె. జగన్మోహనరావు మంత్రికి స్వాగతం చెప్పారు. ఉత్సవ సభకు అధ్యక్షత వహించారు. పరిషత్ అధ్యక్షులు శ్రీ ఆర్. భువనసుందరరెడ్డి, శ్రీ వి. వెంకయ్య ఎం. ఎల్. ఎ., శ్రీ బి. ప్రభుదాసరావు(మధిర సమితి అధ్యక్షులు) శ్రీ కె. నాగభూషణం (తాలూకా హెచ్చార్టిటింగ్ సంఘం అధ్యక్షులు మధిర) (శ్రీ గజపత్కుమార్)కార్యదర్శి భారత సేవకసమాజ్)లుకూడా ప్రసంగించారు. శ్రీ కె. జగన్మోహనరావు వందన సమర్పణ చేశారు.

అమలాపురంలో నేరస్తుడుగా పేర్కొనబడే యువకుని అరెస్టు

అమలాపురం, ఏప్రిల్ 26 గుంటూరుకు చెందిన విద్యార్థులందరిని ఒక యువకుని అమలాపురపు పరిస్థితులలో అదుపు తప్పి వారు రాత్రి ఇక్కడి అల్లర్లు చేయబట్టి పోలీసులు పేర్కొంటున్నారు. ఒప్పో ఎస్. ఐ. అప్పయ్య తోడ్పాటుతో పోలీసు ఇన్స్పెక్టరు శ్రీ జె. ఎ. పి. ఎస్. మూర్తి ఈ అరెస్టు జరిపారు. ఒక బంగారు వాచీలు, రు 760లు ఆతని నుండి స్వాధీన పరచుకొన్నట్లు చెప్పుతున్నారు. అతను గుంటూరులో ఒక మోటారు వాయిదాను నడుపుతూ జీవనం సాగిస్తూ ఉన్నాడని తెలుస్తున్నది. హైదరాబాద్ సి.ఐ.డి. అధికారి శ్రీ ఆదిశేషయ్య నరసాపురంలో పేర్కొనబడిన ఆ వ్యక్తి వివరాలు చూస్తున్నారు. (స్వ. వి)

కాకినాడలో కలెక్టర్ చైర్మన్ ప్రభృతులచేత వారోత్సవ కార్యక్రమం

కాకినాడ, ఏప్రిల్ 26: జిల్లా కలెక్టర్ శ్రీ వి. జగన్మోహన్, పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ ఎ. పి. వెంకటనరసిమ్మారావు, కమిషనర్ శ్రీ ఆర్. ప్రభాకరరావు, సహాయ కమిషనర్ శ్రీ ఆర్. ప్రభాకరరావు, సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీ జి. పల్లంరాజు, కార్పొరేటర్లు శ్రీ జి. వెంకటరావు, కోటిపల్లి సత్యనారాయణ మూర్తి, యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ పి. కాశీ రావు, మరి కొందరు సాంఘిక సేవా కార్యకర్తలు నిన్న యీ పట్టణంలో పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. మెయిన్‌రోడ్డు, మార్కెట్ వీధి, పేటి పరిసర ప్రాంతాలన్నిటిని నీరు తుడిచారు. మార్కెట్ వీధిని మునిసిపల్ అధికారులు రాత్రిపూట పరిశుభ్రం చేయిస్తున్నారు.

హోటళ్లను తనిఖి చేసి అక్కడి వారి తుచ్ఛ పరిస్థితిని చూడవలసినదిగా పురపాలక ఆరోగ్యశాఖాధికారికి కలెక్టర్ సలహా ఇచ్చారు.

చైర్మన్, ఇతర అధికారులతో ఐఎస్ కిలో కిరు పట్టణంలో తిరిగారు.

కొంతమంది విద్యార్థులు ఇళ్లకు వెళ్లి పోవడంవల్లను, ఇంకా మరి కొందరికి పరీక్షలు పూర్తి కాకపోవడంవల్లను వారు యీ కార్యక్రమంలో పాల్గొనలేదు.

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ వెంకట రమణమూర్తి పౌరులకు—ముఖ్యంగా కిరువ్యాపారులకు విజ్ఞప్తి చేస్తూ, పట్టణ పరిశుభ్రతకు కావడంలో తోడ్పడవలసిందిగా కోరారు. పరిసరాలు మొదలైన వాటిని తామే సంతా చేయగలమని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి కూడా ఒక విజ్ఞప్తి చేస్తూ, సమ్మెను చర్చల ద్వారా త్వరలో పరిష్కరించవలసినదిగా కోరారు.

30 మంది పనివారి అరెస్టు

కాకినాడలో నిన్న 30 మంది పారిశుధ్యపు పనివారిని పోలీసులు నిన్న కట్టడిగోపకి తీసుకున్నారు. వీరిలో ఏడుగురు స్త్రీలు. పనులకు పిలిచినప్పటికీ నిల్చుండికి అవరోధం కల్పించినందుకు యీ అరెస్టులు జరిగాయని పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ వర్మగారు చెప్పారు.

పెద్దాపురంలో 30 మంది ఉపాధ్యాయుల అరెస్టు

పిటాపురానికి వెడుతున్న ఉపాధ్యాయులను కొందరిని అడ్డగించినందుకు పెద్దాపురంలో 30 మంది ఉపాధ్యాయులను నిన్న అరెస్టు చేసినట్లు ఇక్కడి ఎస్. జి. ఒ. హోదాలో అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

ఆంధ్ర, తెలంగాణా ఉద్యోగుల సమైక్యత

సి. వి. కె. రావు అభినందన

కాకినాడ, ఏప్రిల్ 25 - తమ జీవన పరిస్థితులను మెరుగుపరచుకోవడానికి సమష్టిగా సమ్మె, పోరాటాలు చేస్తున్నందుకు ఆంధ్ర, తెలంగాణా ఉద్యోగులను ఆంధ్రప్రదేశ్ మునిసిపల్, పంచాయతీ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు, శాసనసభ్యుడు శ్రీ సి. వి. కె. రావు అభినందిస్తూ ఒక ప్రకటన చేశారు. ఈ పరిస్థితిని ముఖ్యమంత్రి గమనించి ఉద్యోగుల కోర్కెలను అమలుపరచాలని ఆయన కోరారు.

అర్హులైన పట్టణ, నియంత్రిత్త సమితుల పట్టణ ఉద్యోగులను అణచివేసి సమస్యను ప్రభుత్వం భగ్నం చేయరాదన్నారు. పరిపాలన అంతా స్తంభించిపోయిన యీ పరిస్థితిలో సమ్మె పరిష్కారానికి జరిగే జాప్యం మరింత చిక్కులు ఏర్పడుతుందని పేర్కొన్నారు.

ఉద్యోగులపట్ల ముఖ్యమంత్రి వైఖరి

రాజిరెడ్డి విమర్శ

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాదు, ఏప్రిల్ 25 : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులపట్ల ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అనుసరిస్తున్న కఠినధోరణి విధానంపట్ల పరిస్థితి విషమించగలదని పాలంపేట ప్రాజెక్టు యువకార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజిరెడ్డి హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కనీస కోర్కెలను తీర్చడానికి ప్రభుత్వం మార్గాన్వేషణ సహకారాలు, ఆదుకు ఒక పత్రికా ప్రకటనలో సూచించారు. ముఖ్యమంత్రి ఉద్యోగులను చిన్నచూపు చేస్తున్న ప్రయత్నాలను ఆయన గర్హించారు.

కలెక్టర్ హామీ

కడప, ఏప్రిల్ 26. ఇక్కడి ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజీలోకి ముగ్గురు ఉపాధ్యాయులను పెట్టగలదని లిఖిత పెట్టడం ఉపాధ్యాయులు పికెటింగ్ చేసినప్పుడు పోలీసులు జరిపిన లాఠీచార్జి సమయంలో జరిగిన సంఘటనపై మేజిస్ట్రేట్ దర్యాప్తు జరిపి ఆగ్రహించిన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించగలరని హామీ ఇచ్చారు. ఈ సంఘటనలో ఒక ఉపాధ్యాయుడు శ్రీ వి. వెంకట రమణయ్యకు తలపై గాయాలు తగిలాయి.

ఈ విషయంపై తాము దర్యాప్తు జరుపుతామని జిల్లా కలెక్టర్ శ్రీ గిరి పేర్కొన్నారు.

ఉద్యోగుల సమస్యల్ని కడప పట్టణంలో మరికొన్నిటికు పోయింది. అంటూ వ్యాధులు ప్రజలమధ్యనున్నవని పొరుబుళయపడుతున్నారు.

ఉద్యోగులు ప్రజల ముందుకు రాకుండా పోలీసుల అవరోధం

తూర్పు కృష్ణా జె. సి. ఇ. కర్యోగ్రమ ప్రకటన

[illegible] ఏప్రిల్ 26: [illegible] రాష్ట్ర ప్రభుత్వం [illegible] ఉద్యోగులు [illegible] చేయకపోవడంతో ఉద్యోగులు [illegible] ఉద్యోగులు సమస్యలు [illegible] ఇన్చార్జ్ [illegible] ఎ. వి. [illegible] తెలియజేస్తున్నారు.

ప్రస్తుతం ఏడాది 17 రోజులు [illegible] పనిచేస్తుంటే ప్రభుత్వం [illegible] పోర్కెలు ఆలోచించి, కెపోలలో [illegible] బాకీచేయగలమని చెప్పి, ఇంకేమీ ఉత్పత్తి లేదు జారీ చేయకపోవడం, ఆయన అన్నారు. అధికధరల నివారణగా [illegible] ప్రభుత్వం [illegible] బృతిని మంజూరు చేశాయన్నారు.

ప్రజల ముందుకు వచ్చి ఆయా కోర్కెలను వివరించడానికి ఉద్యోగులను పోలీసులు అడ్డగిస్తున్నారని, నిరసిధాజ్ఞలను ధిక్కరించిన వారిలో కొందరిని అరెస్టు చేయడం, వారిలో కొందరిని రిమాండ్‌కు పంపి తక్కిన వారిని రాత్రివేళ వదిలి వేయడం జరుగుతున్నదని తెలిపారు.

ఉద్యోగులు జె. సి. ఇ. ఆదేశాలమేరకు ప్రజలకు వారి కోర్కెలను గురించి బహిరంగ సభలు నిర్వహించారు, ఊరేగింపుల ద్వారాను ప్రశాంతంగా తెలియచేసినప్పటికీ మా ఉద్దేశం మేము విధిస్తాం హింసా పూరితమైన చర్యలు జరగవచ్చే , పోలీసులు సమ్మెలను అడ్డగించి మీ ముందు మా రాబోయే మీకు తెలియనివ్వకుండా చేయుచున్నారు. మేము ధరలు పెరుగక పోతే జీతాలు పెంచమని ప్రభుత్వాన్ని కోరకుండా వుండగలము. పరిపాలే ఈ విధముగా సమ్మె చేసి ప్రజలకు ఇబ్బంది కిల్గించటం మా లక్ష్యము కాదు. కాని ధరలు పెంచి, మార్కెటింగులో కల వ్యత్యాసమును ప్రభుత్వము సరిదిద్దక పోవుట ఎంతవరకు సమంజసమో ప్రజలు ఆలోచించాలి అని ఆయన కోరారు.

ఎన్. జి. వో. ల పట్ల ముఖ్యమంత్రి వైఖరి

కాకినాడ సభలో విరసన

కాకినాడ, ఏప్రిల్ 26 : రాష్ట్రంలో సమ్మె చేస్తున్న ఎన్. జి. ఒ. ల పట్ల ముఖ్యమంత్రి చూపుతున్న నిర్లక్ష్య వైఖరికి విచారం తెలుపుతూ నేటి ఉదయం టవున్ హాలులో శ్రీ ఎన్. ఎస్. కృష్ణాజీ ప్రభృతులు ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఒక తీర్మానం ఆమోదించారు. శాసన సభ్యులు శ్రీ పి. వి. కె. రావు సభకు అధ్యక్షత వహించారు.

శాంతియుతంగా ఎన్. జి. ఒ. ల సమ్మె పరిష్కారానికి సంప్రదింపులకు చేయబడిన నిజాయితీ లభ్యంకాని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోబడిన ముఖ్యమంత్రి తిరస్కరించడం విచారకరమని, అందువల్ల ముఖ్యమంత్రి రాజీ దోరణి అవలంబించి, సమ్మె వెంటనే విరమింపజేయటం మేలని ఈ సభ పేర్కొన్నారు. రోడ్డు, పంచాయతీ లక్ష్మి గోతులమయం, వాటిని పంచాయతీ సమితి లోతు చేస్తున్నాయని ఆయన తమ ఆందోళన వ్యక్తం చెస్తున్నారు.

చిట్టి పురంలోనుండి పోలీసు రోడ్డు పరిస్థితి మరీ అధ్వాన్నంగా వున్నదని, మరమ్మతు కాలవలు పూడుకక పోవుట కారణంగా అలుపులు అంతా స్థైమండి రోడ్డు మీదకు ప్రవహిస్తోందన్నారు. ఈ రోడ్డు చాలా ప్రమాదకరం. హైకాలు లోతు నీరు నిరంతరం ప్రవహిస్తోంది. ఈ రోడ్డు పీఠ రోడ్డు రవాణా మార్గంగా వుంది కాబట్టి ఈ రోడ్డు చక్కగా అంతా పెంచాలి. అది అత్యంత అవసరం.

ఇంత ఆందోళనగా, అనారోగ్యకరంగా పట్టణాన్ని పరిపాలిస్తున్నందుకు మున్సిపాలిటీని ఎందుకు రద్దుచేయరో అర్థం కావటం లేదన్నారు.

కడపలో పారిశుధ్య కార్యక్రమానికి అవరోధం

కడప, ఏప్రిల్ 26: కడప పురపాలక సంఘ కార్యాలయ సమీపంలో రోడ్డు శుభ్రపరచడానికి తీసుకొనబడిన రోజువారి కూలీల పనికి అంతరాయం కలిగించినందుకు (ప్రయత్నించిన సూరు 60 మంది ఎస్. జి. పోలీసు పోలీసులు నెలు తొలగించారు.

అయితే దాదాపు పదిమంది పెంచల మంది ఎస్. జి. వోలతో కూడిన పదోకటిమ్మ, పమ్మేదారులతో పనికరించవలసినదిగా విజ్ఞప్తి చేసిన మీదట రోజువారీ కూలీలు పని చేయటం మానివేశారు.

ఎస్. జి. పోలలో పాటు మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికూడా సమ్మె బరుపు తున్నారు.

కలెక్టర్ హామీ

కడప, ఏప్రిల్ 26. ఇక్కడి ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజీలోకి ముగ్గురు ఉపాధ్యాయులను పెట్టగలదని లిఖిత పెట్టడం ఉపాధ్యాయులు పికెటింగ్ చేసినప్పుడు పోలీసులు జరిపిన లాఠీచార్జి సమయంలో జరిగిన సంఘటనపై మేజిస్ట్రేట్ దర్యాప్తు జరిపి ఆగ్రహించిన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించగలరని హామీ ఇచ్చారు. ఈ సంఘటనలో ఒక ఉపాధ్యాయుడు శ్రీ వి. వెంకట రమణయ్యకు తలపై గాయాలు తగిలాయి.

ఈ విషయంపై తాము దర్యాప్తు జరుపుతామని జిల్లా కలెక్టర్ శ్రీ గిరి పేర్కొన్నారు.

ఉద్యోగుల సమస్యల్ని కడప పట్టణంలో మరికొన్నిటికు పోయింది. అంటు వ్యాధులు ప్రజలమధ్యనున్నవని పొరుబుళయపడుతున్నారు.

ఆకాశవాణి

బుధవారం, ఏప్రిల్ 28

హైదరాబాద్-ఎ

(406.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 [illegible] 7.15 [illegible] 7.30 [illegible] 8.00 [illegible] 8.30 [illegible] మ. 11.40 [illegible] 12.00 [illegible] 1.00 [illegible] 1.40 [illegible]

సా. 5.30 విజయవాడ [illegible] ప్రసార సమీక్ష 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామసీమలు 7.15 [illegible] భవిష్యత్తు రూపకం 7.50 చిత్రమీమ 7.40 [illegible] 8.15 [illegible] 8.30 [illegible] 9.15 [illegible] 9.45 [illegible] 10.00 [illegible] రాత్రి 10.35 [illegible]

కడప 333.3 మీ

విశాఖపట్నం 322.6 మీ

సా. 5.30 నుండి రా. 11.05 వరకు.

హైదరాబాద్-బి

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీతం 6.45 సరోజ్ 7.15 యువవాణి మ. 2.00 సిల్మానాథ్ 2.20 సుగం సంగీత్ 2.30 అమీర్‌ఖుస్ 2.50 సుగం సంగీత్

సా. 5.30 పల్లె పాటలు 9.00 సిల్మానాథ్ 10.30 జనగణమన.

మద్రాసు-ఎ

(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.45 వందేమాతరం 7.00 [illegible] 7.30 [illegible] 8.45 [illegible] 9.15 [illegible]

మ. 12.00 [illegible] 12.05 [illegible] 1.30 [illegible] 1.40 [illegible] 2.10 [illegible] 2.20 [illegible] 3.00 [illegible]

సా. 5.00 వందేమాతరం 6.30 [illegible] 6.40 [illegible] 8.00 [illegible] 9.15 [illegible] 10.00 [illegible] 10.35 [illegible] 11.00 జనగణమన.

విశాఖపట్నం 322.6 మీ

ఉ. 6.00 నుండి 9.00 వరకు,

మ. 12.00 నుండి 2.00 వరకు

RAJASTHAN STATE LOTTERIES
FIRST PRIZE
Rs.16 LAKHS
20 పి ప్రి టికెట్ ధర
12—5—71 రు. 1/—
కోటా వారీ బహుమతులు
డ్రా తేది: 26—4—1971
రు. 7,500 ప్రైజు టికెట్ నెం. K 101112
రు 500 ప్రైజు పొందిన 9 నెంబర్లు
A 699822 B 990561
C 645272 D 655063
E 028364 F 925514
G 989854 H 641052
J 681893
ఇతర పిరీస్‌లో గల పై నెంబర్లకు టిక్కెట్టుకి రు. 50 వంతున 90 బహుమతులు ప్రైజులుకూడా గలవు.
లైట్టర్,
స్కూల్ సప్లయిస్ & స్టేట్ లాటరీస్,
కాకినాడ, లైట్టరు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్,
హైదరాబాదు-4.
కాస్మెటికా జెనాత్ 5511 పిడ్ బ్రాక్టర్లు 55 హెచ్. పి. గల కొత్త సంఖ్యలో యిప్పుడే వచ్చినది. ఖరీదు రు. 26,450 (మన్నులతో కూడా) రాష్ట్రంలో గల పిరేక్షన రైతులకు ఇది అమ్మకమునకు అభించును. ఆసక్తి గలవారు సంప్రదించవచ్చును.
సేల్సు ఆఫీసర్
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్,
ఏ. పి. గార్డన్స్, హైదరాబాద్-4.
టెలి 37223.

పైన్యంలో శాశ్వతమైన కమిషన్
1972 జూలైలో నడువబడు 5తేవ కోర్సు-
ఇండియన్ మిలిటరీ అకెడమీ, దేరాడూన్
యందు ప్రవేశము పొందు పరీక్ష
1971 [illegible] 10 న తేదీనాడు ప్రాంతంలోనున్నవి, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌వారు ఆహ్వానిస్తారు అహ్మదాబాద్, అలహాబాద్, బెంగుళూరు, భోపాల్, భువనేశ్వర్, కలకత్తా, కటక్, ఢిల్లీ, హైదరాబాద్, జైపూర్, జమ్మూ, శ్రీనగర్, పణజీ, పాటియాలా, పాట్నా, షిల్లాంగ్, మరియు తిరువనంతపురం సెంట్రల్ పరీక్షలు నడుపగలరు.
కమిషనరు నిబంధనలు : అభ్యర్థులు 1951 జూలై 2వ తేదీకి ముందుగాను, 1956 జూలై 1వ తేదీకి తరువాతను జన్మించియుండరాదు. ఈ నిబంధనకు సడలింపు లేదు సంబంధపడినదిగాని సడలింపజేయడమైనది.
కనీస విద్యార్హతలు : ఇంటర్మీడియట్ లేక ఈ పరీక్షకు ప్రభుత్వము సమానమని గుర్తించబడు మరి యేదైన పరీక్ష. మరియు రాష్ట్ర ప్రభుత్వము లేక ఉద్యోగము పొందుటకై గుర్తించబడు మెట్రిక్యులేషన్ తరువాత రెండు యేండ్లకు తక్కువగాని ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై పొందియుండవలెను. ఇట్టి పరీక్ష లకు హాజరైన లేక హాజరు కావాలని అభ్యర్థులు దరఖాస్తులు కూడా తాత్కాలికముగా అంగీకరించబడును. ఇట్టివారు 1972 జూన్ 30న తేదీనాటికి నడచు పరీక్ష యందు ఉత్తీర్ణులైనట్లుగా నిరూపణలు చూపవలెను.
ఎన్నిక : వ్రాత పరీక్షయందు తొలుత ఉత్తీర్ణత అభ్యర్థులందరు సర్వీస్ సెలక్షన్ బోర్డు ముందు ఇంటర్వ్యూలకు హాజరు కావలెను.
పూర్తి వివరములు మరియు నియమ నిబంధనలు, పరీక్షలు ఉచితముగా సమీపపు సమాచారపత్రిక బ్యూరోలో అభించునవి, మిలిటరీయేతరులు మరియు నేవీయేతరులు, మరియు నేవీయేతరులు, కోరితే అభ్యర్థులు మరియు నేవీ కోర్సు యూనిట్లు మందలకు పంపబడుచున్నవి.
తరువాతి పాఠములు మరియు నియమ నిబంధనలు క్రమబద్ధీకరణ. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ధౌల్పూర్ హౌస్, న్యూఢిల్లీ—11 వారికి రు. 1/— మనియార్డరు ద్వారా పంపినగాని లేక కమిషన్ ఆఫీసు కౌంటర్ వద్ద చెల్లించినగాని పొందగలరు. స్టాల్ అభ్యర్థులు, లేక కొత్తవారు, లేక కార్డు నోట్లతో పోస్టు ద్వారా తరువాతి పరీక్షకు పంపబడు అభ్యర్థులు అంగీకరింపబడవు. పరీక్ష మరియాదను పూర్తిగా అభ్యర్థి "1971 సంవత్సరం—ఇండియన్ మిలిటరీ, అకాడెమీ పరీక్ష" అని వ్రాసి పంపగలరు, తన పేరు మరియు స్టాల్ అడ్రసు జాగ్రత్త అభ్యర్థులతో వ్రాసి పంపవలెను.
అదివారాలు లేక పరుగు అభ్యర్థుల మార్గాలకు లేదా పరీక్షలకు ప్రయాణము పొందుటకు తరఖాస్తు చేయవలెను.
ఇండియాలోని అభ్యర్థులందరి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌వారు తరఖాస్తులు అందుకోవడము ఆఖరు తేది 21 జూన్ 1971. విదేశములందు అలహాబాద్, నికోబార్, అండ్ ద్వీపములు, మినికాయ్, అమినిదివి ద్వీపములందుకెడి అభ్యర్థులు తరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేదీ 5 జూలై 1971.
ఇండియన్ మిలిటరీ అకెడమీయందు శిక్షణ ఉచితముగా యివ్వబడును. పై అభ్యర్థి యొక్క తల్లిదండ్రులు/పోషకుని ఆదాయము అన్ని మార్గములనుండియు నెలకు రు 350 కి మించకున్నయెడల అట్టి అభ్యర్థులకు ప్రభుత్వమునే ఆర్థిక సహాయము చేయబడును.
davp 71/32

పవిత్ర సాయి సమ్మేళనం

ఉపోజనితమైనదని శ్రీ మర్రి విమర్శ

కడప, ఏప్రిల్ 26: ప్రస్తుతము ప్రజలచే పాలించ బడుతున్నందున పవిత్రమైన పాలకులే ఉపోజనితమైనదని శ్రీ మర్రి విమర్శ.

కడప సాయి సమ్మేళనం గురించి ప్రజలకు తెలియచేయడం పార్టీలు యీ సమ్మేళనం ప్రజలకు ఇచ్చిన సందేశం ఏమిటి అని ప్రశ్నించారు. ఆ సమ్మేళనం ప్రజలకు ఇచ్చిన సందేశం ఏమిటి అని ప్రశ్నించారు. శ్రీ స్వామిజీ అన్నారు.

ఈ సమ్మేళనానికి హైదరాబాదు నుండి మనదేశం నుండి సుమారు 200 మంది ప్రతినిధులు పాల్గొనేటట్లు ప్రపంచ సాయి సమితుల సమాచార కేంద్రంలో ఏర్పాటు చేయబడింది. ప్రపంచసాయి ప్రచార సభవారు తమ అధ్యక్ష పత్రికలో తెలియజేసిన విదేశీయ ప్రతినిధులుకాని, అధికార, అనధికార ప్రముఖులుకాని యీ సమ్మేళనానికి హాజరు కాలేదు. సమ్మేళన ప్రథమ దినం అంధ్రరాష్ట్ర వ్యవసాయశాఖామాత్యులు శ్రీ కాకాని వెంకటరత్నం, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ జి. పి. వసవిరావు, రవాణా మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య, పాండిచ్చేరి మంత్రి శ్రీ ఫరూక్‌లు మాత్రము సమ్మేళన సమయము హాజరై ఆ నాటి కార్యక్రమములో పాల్గొన్నారు.

స్థానిక ప్రజలు ప్రతిరోజు సాయంత్రం గళకళ్రత కళాకారుల కార్యక్రమాలకు హాజరైనారు. (స్వ.వి.)

ముద్దాపురంలో గ్రంథాలయ భవనం

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 26: ఇక్కడికు పదిమైళ్ళదూరంలోగల ముద్దాపురంలో పంచాయితీ లైబ్రరీ భవనానికి జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపిరాజు ప్రారంభోత్సవం జరిపారు.

ముళ్ళపూడి వెంకట కృష్ణారావు అధ్యక్షతన స్వాగతం చెప్పారు. 20 వేల రూపాయల వ్యయంతో భవన న

వాగిరెడ్డిపై కుట్ర కేసు:

మావో ధోరణి: గ్రామీణ ప్రజలలో ప్రచారం

పోలీసు డాక్టర్ చెంచు రామారెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 26 : శ్రీ తరిమెల నాగిరెడ్డి మరి 46 గురు విప్లవ కమ్యూనిస్టులపై కుట్రకేసు విచారిస్తున్న అదనపు సెషన్స్ న్యాయమూర్తి శ్రీ పి. వెంకట రమణ న్యాయస్థానంలో మొదట సాక్షులు వైద్య కళాశాల చెందిన డాక్టర్ బారుగుమల్లి చెంచురామారెడ్డి సాక్ష్యం ఇచ్చారు.

తాను దళంలో ఉన్నప్పుడు దళం సభ్యులకు, గ్రామ ప్రజలకు వైద్య సౌకర్యం కలిగించేవుని డాక్టర్ చెంచురామారెడ్డి అన్నారు.

ఎక్స్ట్రా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ టి. మేఘశ్యామరెడ్డి సాక్షిని పరీక్ష చేశారు. సాక్షి ఇంకా ఇలా అన్నారు. "మాది బంగోట జిల్లా, 1969 లో పంచాయితీలలో నేను పరిధిలో కళాశాలలో చదివేవాడిని. 1968 చివరలో నాకు శ్రీ సత్యం అనే వ్యక్తితో పరిచయమైంది. నేను కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాలను గూర్చి చర్చించుకోవాలని శ్రీ సత్యము నాకు ముద్దాయి శ్రీ అప్పన్నను పరిచయం చేశారు. నేను అయన ఇంటికి తరచుగా వెళ్లేవాడిని. (కోర్టులో ముద్దాయి అప్పన్నను సాక్షి గుర్తించాడు.) శ్రీ అప్పన్న ద్వారా నాకు శ్రీ రాజమాత సమ్యుల్ పరిచయం అయింది 1968 లోనే, నేను శ్రీ చంద్ర పుల్లారెడ్డిని కలిసికొన్నాను.

శ్రీ చంద్ర పుల్లారెడ్డి నన్ను చదువు మానాలి గ్రామీణ ప్రజానీకాన్ని చైతన్య వంతులుగా చేయమని అడిగారు. ప్రజలకు మావో ఆలోచనా ధోరణులను తెలియజేయమన్నారు. మావో మొదటి సూత్రము 'రాజకీయ అధికారం తుపాకి ద్వారానే లభిస్తుందని, సాయుధ పోరాటం ద్వారా ప్రస్తుత రాజ్యాన్ని కూలద్రోసి, ప్రజా రాజ్యాన్ని స్థాపించాలని' శ్రీ పుల్లారెడ్డి నాకు బోధించారు.

"అప్పట్లో తెలంగాణా అల్లర్లు ఎలా మొదలయినవో అలాగే కాలేజి మూతపడింది. అందువలన నేను పార్టీలోకి వచ్చేందుకు అంగీకరించాను. నన్ను శ్రీరామ ఎరసయ్యకు అప్పగించడం జరిగింది. శ్రీ రామ నరసయ్య నన్ను సూర్యాపేట అనే గ్రామం ఆడవిలోనికి తీసుకుపోయారు. అక్కడి అడ్డూరు వాగారం అనే అటవీ ప్రాంతంలో ఒక సమావేశం జరిగింది.

15 మంది దాకా ఆ సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ పాండు రంగారావు (ముద్దాయి, ఆయన భార్య రుక్మిణి, రామన్న), ఆమె అక్కయ్య శ్రీమతి నిర్మల కూడా అక్కడక్కడఉన్నారు. (ముద్దాయి పాండురంగారావును కోర్టులోసాక్షిగుర్తించాడు.)

బీడీ ఆకు కార్మికుల వేతనాలు పెంచాలని, అటవీ ప్రాంతపు మిగులు భూములు ఆక్రమించుకోవాలని, వసూలు చేస్తున్న చక్రవడ్డీని తగ్గించాలని శ్రీ పుల్లారెడ్డి ఆ సమావేశంలో అన్నారు.

నన్ను శ్రీ గోపన్న దళంలో చేర్చారు. మా దళం కోటూరూర్ ప్రాంతానికి పరిమితం చేశారు. మేము అనేక గ్రామాలు తిరిగాం. పార్టీ ఆదేశాలను పాటించాం.

"అనేక సమావేశాలు జరిపాం. ప్రజలకు అడవి భూములను ఆక్రమించుకోవలసినదిగా ధైర్యాన్ని కలిగించాము. ఈ సమయంలోనే మేము ఒకసారి వరంగల్‌వెళ్ళి నామిత్రుడు శ్రీ బి. వెంకట్రావును కలిసి తనతోపాటు తిరిగి మా దళంలో చేరాము.

"వాగలూరులో జరిగిన సమావేశంలో మేము చేసిన పనుల సమీక్ష జరిగింది. కార్యక్రమాలు మరింత ఉధృతం చేయాలని తీర్మానించబడింది. శ్రీ పి. గోపన్న, ఆయన కుమార్తె పల్లెలను పోయారు. మేము ఆయన స్థానంలో శ్రీరాము పరపయ్యచేత వినియోగించబడినాము.

శ్రీ రామనరసయ్య కొటూరూర్ దోపిడి కేసులో మమ్ములను డిఫెన్స్ కోసమని వరంగల్ పంపారు. నేను, శ్రీ తుపానురావు ఉద్యోగం కొరకు ఒక రోడ్డు ప్రక్క నిద్రపోతుండగా పోలీసులు అరెస్టుచేసి మలుగులు తీసుకొనివెళ్లారు. పోలీసులు మావెద కోటూరూర్ దోపిడి కేసులో వ్యక్తులను అక్రమంగా పట్టుకొని కేసు పెట్టారు. అయితే మేము జామీనుపై విడుదల అయ్యాము. తరువాత కొద్ది నెలకు హైదరాబాద్ మజిస్ట్రేట్ ముందు వాంగ్మూలం ఇచ్చాను.

శ్రీమతి రుక్మిణి సమావేశంలో కార్యక్రమం విషయాలు ప్రస్తావించేవారు. నేను మా దళం సభ్యులు, గ్రామస్థులకు స్థైర్య స్థైర్యం చేసేవాడను.

మాలో పోరాడే శక్తి శ్రీ సత్యమూర్తిలో సమ్మిళితమైనది. మావో దోరణికి ప్రచారం చేశామని సత్యమూర్తి శ్రీ ఎస్. వి. ఎస్. సుబ్బయ్య క్రాస్ పరీక్షలో సాక్షి చెప్పాడు.

పోలీసు వారు కార్యక్రమ వివరాలు (మీటింగ్, పనులు చెప్పేటివి, తాము చేసిన ప్రచారాలు) ప్రశ్నించి రాసుకున్నారు. ఎలాగైనా, శ్రీయుతులు సత్యమూర్తి, పి. వెంకట్ కోర్టువారు నిర్దోషులని, జామీనుపై విడుదల అయి తాను గుంటూరు వైద్యశాలలో చదువుతున్నానని సాక్షి చెప్పాడు.

నాగిరెడ్డితో క్రాస్‌పరీక్ష

తమ కేసు తాము వాదించుకుంటున్న శ్రీ తరిమెల నాగిరెడ్డి జరిపిన క్రాస్ పరీక్షలో సాక్షి ఇలా చెప్పాడు.

"మావో పోరాటం అంటూ మారు 1967లో కొన్ని పత్రికలలోనైనా వార్తలు చదవడం ద్వారా కలిగింది. మావో సెలెక్టెడ్ వర్క్సు అనే పుస్తకాన్ని నేను చదివాను. మావో దోరణి మైన నాకు అభిమానం స్వతహాగానే నాలో కలిగింది. నేను ఇప్పటికీ మావో దోరణిని నమ్ముతున్నాను. వరంగల్ మేజిస్ట్రేట్ ముందు ఇచ్చిన వాంగ్మూలమే హైదరాబాద్‌నగర మేజిస్ట్రేట్ ముందుకూడా పోలీసులు ఇప్పించారు.

నేను హైదరాబాద్ వచ్చినప్పుడు నన్ను కొంతమంది పోలీసులు, అధికారులు కలిసికొని మా వాంగ్మూలము ఇప్పించారు. నాకు దేవుడుంటే ఇప్పటికీ ఏమ్మాకంలేదు. అయితే కోర్టులో ప్రమాణం ఒక ఆచారం గనుక దేవునిమీద తీసుకొనడం జరిగింది.

ప్రాసిక్యూషన్ తుపాకి రాములు సాక్ష్యం

ప్రాసిక్యూషను సాక్షి, శ్రీ గుడికెంట్ల రాములు సాక్ష్యమిస్తూ, పేరూరు పోలీసు స్టేషన్‌పై తమదళం సభ్యులుదాడిచేసినప్పుడు సబ్‌ఇన్‌స్పెక్టర్ ఇంటి వరాండాలో నిద్రపోతున్న ఇద్దరు, బాటసారులు తుపాకీగుండ్లకు బలి అయి చనిపోయారని అన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ భీమేశ్వరరెడ్డి సాక్షిని పరీక్ష చేశారు.

అధికారం వోటుద్వారా విప్లవకీ రాదనీ, తుపాకీ ద్వారానే అధికారం చేజిక్కించుకోవాలని పార్టీ నాయకులు చెప్పినట్లు సాక్షి చెప్పారు. సాక్షి యింకా యిలా అన్నారు.

మాది కరీంనగర్ జిల్లాలోని నందిగామ. నేను వ్యవసాయ కూలీని. నేను పార్టీలోకివెళ్లాక ఒక సమావేశంలో పెద్దరాజు, వెంకట రామరాజు, ఎల్లారెడ్డి, నూనె నమ్మయ్య మొదలైనవారు లీజ్ ఆకు కూలీల రేట్లు పెంచాలనీ, భూమిలేని వారికి భూములు ఇవ్వాలనీ, సాయుధ పోరాటం ద్వారాను, వోటు ద్వారా కాక తుపాకీ ద్వారానే రాజ్యం నెలకొనిచగలదనీ వారు అన్నారు.

భూస్వాముల దగ్గర నుంచి తుపాకులు లాక్కోవాలనీ, అటవీ భూములను ఆక్రమించాలనీ అన్నారు. భూస్వాముల నుంచి ధనం చందా క్రింద వసూలు చేయాలని వారు అన్నారు. నాకు రెండు ఎడ్లు, అయిదెకరాల భూమి, 500 — రూపాయలు ఇస్తామని అన్నారు. అందువలన నేను సమ్మయ్య అనే మరొకతను సింపంల్లి అనే గ్రామంలో యీ పార్టీలో చేరాము. కృష్ణంరాజు నన్ను రామనరసయ్యకు పరిచయం చేశాడు. అక్కడ చంద్రపుల్లారెడ్డి, మూరి (ముద్దాయి పాండురంగారావు)ముద్దాయి అప్పన్న, నిర్మల, జాని కూడా అక్కడ ఉన్నారు. సాక్షి, ముద్దాయి అప్పన్నను కోర్టులో గుర్తించలేకపోయారు. ఆయన స్థానే మరో ముద్దాయి శ్రీ మండె పిచ్చయ్యను గుర్తించారు. శ్రీ తరిమెల నాగిరెడ్డికి పార్టీ పెట్టినపేరు టి. ఎన్. అనీ, చలం అనీ, శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావుకు పార్టీ పెట్టిన పేరు డి. వి. అనీ కృష్ణ అనీ నాకు తెలిసింది.

మింతెన ప్రాంతంలో పెద్దన్న దళంలో నన్ను ఉంచారు. శ్రీ సూరి అన్ని దళాలకు పర్యవేక్షణ నాయకుడు. భూస్వాములను చంపాలనీ, బీడీలకు కార్మికుల, వేతనాలను పెంచాలనీ, మేము గ్రామంలో ప్రచారం చేశాము. మధ్యప్రదేశ్‌లో బంజర్లి అర్జయ్య అనేవ్యక్తి విప్లవ కమ్యూనిస్టు పేరుతో ప్రజలనుదోస్తున్నాడని నాకు తెలిసింది. ఒకరోజు మధ్యప్రదేశ్ నుంచి, దొంగసారాయి గోదావరీ నదీ తీరానికి వస్తోందని దాన్ని నాశనం చేయాలనీ మేము అనుకొన్నాము. అయితే ఆ రోజు దొంగసారాయి రాలేదు. బంజర్ల అర్జయ్యను నీలంపల్లి అడవిలో ఒక రోజు ఒక చెట్టుకు కట్టి వేశాము. తిరిగి అయిదారు రోజులకు మా దళంలోని ఇద్దరు సభ్యులు వెళ్లిచూశారు. అర్జయ్య చచ్చిపోయాడని అతనిని అక్కడ అడవుల గుట్టలలో పాతివేశాము. రెండు నెలల తరువాత సింగంపల్లికి కొంతమంది తెల్లదొరలు మిషనరీ పనిమీద వచ్చారు. శ్రీ పాండురంగారావు మరికొందరు, తెల్లదొరలు ఉంటున్న గుడిసెలపై దాడిచేసి వారిదగ్గర నుంచి ఒక రైఫిల్, ఒక 12 బోర్ తుపాకీ లాక్కొన్నారు.

ఆ తరువాత మా దళము మరి రెండు దళాలు పేరూరు పోలీసు స్టేషనుపై తుపాకుల కొరకు దాడి చేశాము. మేము మొదట కాల్పులు జరిపాము. సబ్ ఇన్స్పెక్టర్ ఇంటి వరాండాలో పడుకొన్న ఇద్దరు బాటసారులు మరణించారు. పోలీసులు తిరిగి కాల్పులు జరిపారు. మేమంతా పారిపోయాం గనుక మేము, మూర్ను ఒక గోతిలో పడి కాలుకు గాయాలు తగిలించుకున్నాము. మా దళం సభ్యులు మమ్ములను మోసుకుపోయి గుట్టలలో పంచారు. పోలీసు మందిమందులు తెల్పించి యిచ్చారు. మేము అలుపొగానే మా దళం బస్యర్ప్రదేశం వెళ్ళాము. అక్కడి అలుతాళదొరలను కొట్టి, అతని బట్టలు లాక్కొన్నాము. దీనికి కారణం— తాను మా దళం సభ్యుల గురించి పక్కి వ్యాపారస్థులకు చెప్పాడని. అతనిని బట్టలు దయచేసి ఉరికించాము.

ఒక బూరుప్పలోనే ఒక పెద్ద పార్టీ జరిగింది. మేము అక్కడ ఒక రైఫిల్, ఒక 12 బోర్ తుపాకి, ఒక ట్రాన్సిస్టర్ రేడియో లాక్కొని, ఇద్దరు పోలీసులను కట్టివేసి, వారి దగ్గర నుంచి శ్రీ మిన్నలాల్ అనే హెడ్ కానిస్టేబుల్ తుపాకి, ఒక 50 మేడు యిస్తా పాలు పట్టి మేము మూడు రోజులు (మేము) యిచ్చినట్లు చేసాము. రెండు రోజులు తరువాత అక్కడ నుంచి చెంచిరి ఒక డాక్టరు 20 మేడు ఎట్టుపాలు పట్టి యిచ్చాడు. మిగతాది పోలీసు కాలం లంబోగానే ఇప్పగించని మాట ఇచ్చారు. మేము నిర్బంధించిన మగ్గురిని వదలి పేశాము.

"ఒకరోజు పట్టాలెట్టి కెతోగని తుపాకీ నమకు కావాలని ప్రేరేపించి. అతనిని తుపాకి తీసుకొని పెదరూ పుంజగా అతను మరణించాడు జరిగింది. అతనిని అక్కడ గుట్టలోనే పాతిపెట్టాము. తరువాత అతని సమరణానికి పంచాయితీ వ్యక్తపరిచి ఆయన భార్యకు పరిహారంగా రు. 500 పంపాము. శ్రీ పూర్ణ రు 20 మేడు శ్రీ రామనరసయ్యకు ఒక సమావేశంలో అందించారు. అందులో 16 మేడు శ్రీ చంద్ర పుల్లారెడ్డి తీసుకుని, తుపాకీ మరంలాను కొనుగోలుకి హైదరాబాద్‌లో శ్రీ తరిమెల నాగిరెడ్డికి ఆ మొత్తము అందివ్వాలని చెప్పారు.

శ్రీ సూరన్న, సత్యన్న మూడు వేల రూపాయలు తీసుకొని 500 తుపాకీలుండ్లు, తుపాకీమందు కొన్నారు. ఇవన్నీ అయిపోయాక మేము గోవిందరావుపేట వెళ్ళాము. అక్కడ ఏజెంట్‌ను పంపివేశారు. అప్పుడు నేను అడవిలోనే వున్నాను. తరువాత "పినూర"కు వెళ్ళి అక్కడ శ్రీ సుభాష్‌రెడ్డి ఇంటిపై దాడి చేసి అతనిని చంపి ఇల్లు దోపిడీ చేశాము. మూడవ ఫారెస్టు కంట్రాక్టరు దగ్గర నుంచి ధనం మూలుకు చేసింది. అదేరోజు గ్రామాలలో అనేక మంది దగ్గర నుంచి ఈ ధనము సుమారు రు 4,500 దాకా వసూలు చేయటము జరిగింది. నాకు యీ సమయాన్నే అమ్మయము కలిగి దళం వదలివేసి కొత్తగూడెంలో ఏళ్ళు అమ్ముకుని జీవిస్తున్నాను. నేను కొత్తగూడెం మేజిస్ట్రేటు ముందు వాంగ్మూలము ఇచ్చాను.

ముద్దాయిల న్యాయవాది శ్రీ ఎస్. వి.ఎల్. నరసింహం జరిపిన క్రాసు పరీక్షలో సాక్షి తాను కొత్తగూడెంలో వాంగ్మూలం యిచ్చిన తరువాత రామగుండంలో వున్నట్లు అన్నారు. తాను కొత్తగూడెంలో పోలీసు పర్సనల్ అధికారి ఇంటిలో వంటవాడిగా పనిచేయలేదనీ, తాను చదువుకునే రోజులలో రామక్క మూడవ తరగతిలో సహాధ్యాయినిగా వుండేవారు. ఆ తరువాత తమ కేసు తానే వాదించుకొంటున్న ముద్దాయిలు, శ్రీ తరిమెల నాగిరెడ్డి, శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావు సాక్షిని క్రాసు పరీక్ష చేశారు.

కోర్టు ప్రారంభం కాగానే, ముద్దాయిల న్యాయవాదిచే క్రాసు పరీక్ష చేయవలసిన సాక్షి శ్రీ స్టాలిన్‌బాబు కోర్టుకు హాజరుకాలేక పోయారు. పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ భీమేశ్వరరెడ్డి సాక్షిస్టాలిన్‌బాబు రాజమండ్రి నుండి 19వ తారీఖున బయలుదేరారనీ అయితే ఇప్పటికీ సమాచారాన్ని బట్టి సాక్షి రాజమండ్రిలోను హైదరాబాద్‌లోను లేనట్లు తెలిసిందనీ కోర్టువారికి మనవి చేశారు. అప్పుడు ముద్దాయి శ్రీ తరిమెలనాగిరెడ్డి మాట్లాడుతూ సాక్షికి ప్రాసిక్యూషన్ వారు తర్ఫీదు ఇచ్చేందుకుగాను సమయం తీసుకొంటున్నట్లు ఆరోపించారు. స్టాలిన్‌బాబు సాక్ష్యం క్రాసుపరీక్షలో ప్రధాన మైనదనీ అతను ఇలా రావటం అవటం ఆశ్చర్యంగా వున్నదనీ ఆయన అన్నారు.

సమన్ అందుకొని రోసాక్షి గైర్ - జరు

న్యాయస్థానంలో ముద్దాయిల న్యాయవాదిచే క్రాస్ పరీక్ష చేయవలసిన సాక్షి శ్రీ స్టాలిన్‌బాబు ఇవాళ కూడా కోర్టులో హాజరు కాలేదు. ఆయన ఆచూకి కూడా ఇంతవరకు కోర్టు వారికి తెలియ లేదు.

ఏప్రిల్ 15వ తేదీన సాక్ష్యం యివ్వవలసిన, శ్రీ అంచుల బాలకృష్ణ కోర్టు జప్తీదులు అందుకున్నప్పటికీ, కోర్టుకు హాజరయ్యేందుకు రానందున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ భీమేశ్వరరెడ్డి ఆ సాక్షి ఎదురు తిరిగి ఎట్లుగా భావించమని కోర్టువారికి మనవి చేశారు.

మొన్న సాక్ష్యం యివ్వవలసిన శ్రీ కొమరయ్య, శ్రీ తిమ్మన్న అనే మరో ఇద్దరు సాక్షుల సాక్ష్యం ప్రస్తుతం నిర్బంధంలో వున్న ముద్దాయిల కేసుతో సంబంధం లేనందున వారి సాక్ష్యం అజ్ఞాతంలోవున్న ముద్దాయిల అరెస్టు తర్వాత తీసుకోగలమని పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెప్పారు.

స్టాలిన్‌బాబు ఏప్రిల్ 19వ రాజమండ్రి నుండి బయలుదేరినప్పటికీ, ఇంతవరకు హైదరాబాద్ కోర్టుకు హాజరు కానందున కోర్టులో కొందరికి ఆందోళన కలిగింది. శ్రీ స్టాలిన్‌బాబు క్రాస్ పరీక్ష ఏప్రిల్ 19వ జరుగవలసింది. అయితే ఇంతవరకు ఆచూకీ తెలియ లేదు.

సాక్షులు కేసందున విచారణ వాయిదా వేశారు.

సాక్షుల హింసిస్తున్నారని పోలీసులపై పునరారోపణ

కోర్టులో మొన్నను శ్రీ తరిమెల నాగిరెడ్డి సాక్షులను పోలీసులు హింసిస్తున్నారని పునరారోపణ చేశారు.

అదేమి నెమ్మని న్యాయమూర్తి శ్రీ కె. సదరంబంగా ఈ విషయమై ఎన్నిసార్లు చెప్పినా ఈ ఫిర్యాదు లేమిటని ప్రాసిక్యూషన్ న్యాయవాదిని ప్రశ్నించారు.

ప్రాసిక్యూషన్ న్యాయవాది శ్రీభీమేశ్వరరెడ్డి సమాధానమిస్తూ ఉన్నతోపోలీసు అధికారులు సాక్షులను హింసించవద్దని ఉత్తర్వులు జారీ చేశారని ఈ విషయమై సాక్ష్యమివ్వవలసిన సాక్షులు తీసుకొనవగలమని కోర్టుకు విన్నవించి యిచ్చారు.

ఇదివరలో కోర్టు వారిచే మందలింపబడిన సి. ఐ. డి. సర్కిల్ అధికారి శ్రీ రామచంద్రారెడ్డి దీనికంతటికీ బాధ్యుడని శ్రీ నాగిరెడ్డి అయనపై ఆరోపణ చేశారు.

ఒకసారి శ్రీ గెడ్డ నరసింహులు సాక్ష్యం యివ్వకు తరువాత తన స్వగ్రామం అలేరుకు వెళ్లగానే పోలీసులు అరెస్టుచేసి అతనిని హింసించారని శ్రీ నాగిరెడ్డి అన్నారు. న్యాయమూర్తిగారు కోర్టును మీరు పరిపాలిస్తున్నారా లేక పోలీసులు పాలిస్తున్నారో మొదట తేల్చి చెప్పండి అని ఆయన కోర్టును ప్రశ్నించారు.

సాక్షులను పోలీసు స్టేషనులలో వేసి కొట్టి నిర్బంధించి వారిని హింసించి వారిచే సాక్ష్యం చెప్పిస్తున్నారని సాక్షులకు కలిగే కష్టం కలిగించవలసిన బాధ్యత కోర్టుపై ఉన్నదని శ్రీ నాగిరెడ్డి కోర్టును కోరారు.

మరొక ముద్దాయి శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కోర్టువారు జామీనును పీడ వదలండి మేము ఈ పనులను అరికట్టగలము. పోలీసులను కూడా అదుపు చేస్తాము. పోలీసుల చర్యకు సాక్షి బద్ధ ఉంటుందని భావిస్తే మంచిది అని అన్నారు.

కోర్టు ప్రారంభం కాగానే సాక్షి శ్రీ ఎస్. సర్మయ్య సాక్ష్యం ఇస్తూ రెండు సంవత్సరాల క్రితం ఒకరోజు రాత్రి కొంతమంది కమ్యూనిస్టులు అతని ఇంటిపై దాడిచేసి 500 రూపాయలు అడిగారని అతను వారికి క్షమాపణ చెప్పుకుని నూరు రూపాయలుమాత్రమే ఇచ్చానని చెప్పారు.

ఆ తరువాత సాక్షిని తమ కేసు తామే వాదించుకుంటున్న శ్రీ తరిమెల నాగిరెడ్డి శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావులు క్రాసు పరీక్ష జరిపారు.

తరువాత రెండవ సాక్షి శ్రీ గులాం సుహియుద్దీన్ సాక్ష్యం ఇస్తూ తాను 40 ఎకరాల భూస్వామినని కమ్యూనిస్టు పార్టీలోని నాయకులు రాజ చిరంజీవి, పెదరాజు తమ గ్రామం మహాదేవపురంలో కూలీల జీతాలు పెంచమని ప్రకటన చేశారని బెదిరించారనే తాను ఆ పార్టీలో చేరానని అన్నారు.

సాక్షిని తరువాత ముద్దాయిల న్యాయవాది శ్రీ రామ సుబ్బారావు, శ్రీ తరిమెల నాగిరెడ్డి శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావు క్రాసు పరీక్ష జరిపారు.

ఒక ముద్దాయి శ్రీ గోళ్ల నారాయణ రావును ఆయన కుమార్తె వివాహానికిగాను పోలీసు బందోబస్తులో 20 రోజులపాటు పెరోలు మంజూరు చేసింది. అంతటితో కోర్టు సోమవారం ఉదయం 10—30 గంటలకు వాయిదా పడింది.

కాకినాడ పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. మాలకొండయ్య, పురపాలక అధ్యక్షులు శ్రీ పుట్టా వెంకట రామమూర్తి, ఇతర అధికారులు, పురప్రముఖులు.

శ్రీహరికోట కేంద్రం సిబ్బంది రిక్రూట్‌మెంట్

అణుశక్తి సంఘం విధానంపై

నెల్లూరు జిల్లా కాంగ్రెస్ విమర్శ

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, ఏప్రిల్ 26 : శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం పరిపాలన విభాగానికి సంబంధించిన సిబ్బందిని రిక్రూట్‌చేయడంలో అణుశక్తి సంఘం అనుసరిస్తున్న విధానాన్ని నెల్లూరు జిల్లాకాంగ్రెసు సంఘం విమర్శిస్తూ, ఈ ప్రాజెక్టు గుమాస్తాలు, వాలుగవ తరగతి ఉద్యోగులకు సంబంధించిరిక్రూట్‌మెంట్ నిబంధనలను సడలించాలని సూచించింది.

జిల్లాకాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, గత గురువారం నాడు జిల్లాకలెక్టర్‌లోను, జిల్లా రెవెన్యూ అధికారితోను చర్చలు జరిపిన ప్రాజెక్టు ఆఫీసర్‌తో తాముజరిపిన చర్చల వివరాలను తెలియజేశారు. ప్రాజెక్టు సిబ్బంది రిక్రూట్‌మెంట్ నిబంధనలను సడలించవలసి అవసరాన్ని ఆయనకు వివరించామనీ, ఇందువల్ల స్థానికులకు అవకాశం చిక్కగలదనీ శ్రీ రెడ్డి అన్నారు. పరిపాలనా విభాగ సిబ్బందిని రాష్ట్రం బయటి నుంచి తేవడం ఎంత మాత్రం సమర్థనీయం కాదని కూడా ఆయన చెప్పారు.

జిల్లాలో దుర్భిక్ష పరిస్థితి

గత ఏడాదినుంచి జిల్లాలో ఉన్న దుర్భిక్ష పరిస్థితులను యీ సమావేశం పరిశీలించింది. రాష్ట్ర సీనియర్ అధికారులను పంపి, దుర్భిక్ష పరిస్థితిని మదింపు చేయడం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని విమర్శించారు.

బంగ్లాదేశ్‌లో పాత్యాకాండ ఖండన

బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పాత్యాకాండను ఖండిస్తూ, ఈ దురాగతాన్ని నిరసించేయించడానికి వెంటనే జోక్యం చేసికోవాలని ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు, సమితికి విజ్ఞప్తి చేశారు. బంగ్లాదేశ్ ప్రజలకు సహాయార్థం నిరవిగా నిధులు ఇవ్వవలసినదిగా దేశ ప్రజలను కోరారు.

లోక్‌సభ ఎన్నికలను పరిశీలించి కాంగ్రెసుకు పూర్తి మద్దతు ఇచ్చినందుకు ప్రజలకు అభినందనలు తెలియజేశారు.

సోమశిల ప్రాజెక్టు

సోమశిల ప్రాజెక్టును మంజూరు చేయడంలోను, నిర్మించడంలోను లాంచన పూర్వకమైన చర్యలన్నిటిని తొందరగా పూర్తి చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కాంగ్రెస్ సంఘం విజ్ఞప్తి చేసింది.

నెల్లూరు జిల్లాను వెనుకబడిన ప్రాంతంగా పరిగణించి యీ ప్రాంతం అభివృద్ధికి సహాయం చేయవలసినదిగా కేంద్రాన్ని కోరింది.

జిల్లాలో పార్టీని పటిష్టం చేయవలసిన విధానాన్ని గురించి కూడా ఈ సమావేశం చర్చించింది.

మంత్రులు—పర్యటనలు

హైదరాబాద్, ఏప్రిల్ 26 : ఉత్తర ప్రదేశ్ గవర్నరు డాక్టర్ బి. గోపాలరెడ్డి ఢిల్లీ నుంచి ఇక్కడికి యీ నెల 27వ వస్తారు. 28వ విమానంలో మద్రాసు వెడతారు.

బంగ్లాదేశ్ పతాకం బొంబాయిలో ప్రదర్శన

బొంబాయి, ఏప్రిల్ 26 : ఆర్యసభ ప్రధాన కార్యదర్శి స్వామి అగ్నివేశ్ (హర్యానా) గత సోమవారం నాడు బంగ్లాదేశ్‌లో ఒక రోజు గడిపి జెసోర్ ప్రాంతంలో ప్రజలు ఇచ్చిన బంగ్లాదేశ్ పతాకాన్ని తీసుకు వచ్చారు.

ఆర్యసమాజ 44 వ వార్షికోత్సవం విప్ల ఇక్కడ జరిగింది. ఈ సభలో స్వామి జీతాను తెచ్చిన బంగ్లా దేశ్ పతాకాన్ని ఎగురవేసి సభికులకు చూపించారు.

బవగాన్‌నుంచి పరిహద్దులు దాటి ఈయిన జెస్సోర్ రోడ్డులో 16 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేశారు. అక్కడ ఏక్ దళాలకు, విమోచన దళాలకు మధ్య అప్పుడు పోరాటం జరుగుతున్నది.

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని వెంటనే గుర్తించాలని బి. కె. డి. నాయుకుడు ప్రకాశ్‌వీర్ శాస్త్రి భారత్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఉప ముఖ్యమంత్రికి ఉద్యోగుల విజ్ఞప్తి

శ్రీకాకుళం, ఏప్రిల్ 26 : శ్రీకాకుళం జిల్లా ఉద్యోగుల సమస్యల్ని మండలి ప్రతినిధి వర్గం నేడు ఇక్కడ బసలో ఉన్న ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావుకు వినతి పత్రం సమర్పించి, సంప్రదింపుల ద్వారా తమ సమస్యలన్నిటినీ వెంటనే పరిష్కరించవలసినదిగా కోరారు. ఉపముఖ్యమంత్రి వీరి విజ్ఞప్తిని సానుభూతితో విన్నారు. తామురాజధానికి తిరిగి వెళ్లిన తర్వాత, యీ విషయంలో తమ శక్తి కొలది సహాయం చేయగలనని ఉప ముఖ్యమంత్రి చెప్పినట్లు తెలిసింది.

ఉద్యోగుల విజ్ఞప్తి పత్రం నకలును కలెక్టర్ శ్రీ యుగంధర్‌కు ఇచ్చారు. (స్వ. వి)

లాటరీ టిక్కెట్లు

ఉచితము	ఉచితము
తమిళనాడు 10 టిక్కెట్లు	రు. 11—25
రాజస్థాన్ 10 టిక్కెట్లు	రు. 11—25
ఒక టిక్కెట్టు	రు. 1—30, 20టిక్కెట్లు
(రాజస్థాన్ అండ్ తమిళనాడు)	రు. 20

మాత్రమే. పోస్టేజి ఉచితం. మరియు తమిళనాడు సిండికేట్ 100 టిక్కెట్ల వాటా ఒకటి ఉచితము. రాజస్థాన్ సిండికేట్ 25లో టిక్కెట్లు 60 వాటాలు. 1 వాటా రు. 6—25 మని అర్థరు చేయండి.

PRAMILA AGE CY
No 4 Kuppu Muthu Mudaliar St.
Madras - 5

ప్రతి ఉద్యోగి-నిరుద్యోగి
రిటైర్ అయినవారు చూసి తీరవలసిన
మరపురాని చిత్రం!
సావిత్రి కంబైన్స్
వింతసంసారం



దుర్గకళ్ళ శ్రీమతి సావిత్రి * నిర్మాతలు సావిత్రి-బి. పద్మనాభరావు
విజయ

KMS-5/PREM ASSOCIATES TEL

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226